ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి

- నియోజకవర్గ పరిధిలో 1980 ఎకరాల్లో సాగు
- తుంగతుర్తిలో నెలకు 4రోజులు పంట కొనుగోలు
- లాభాలు పొందుతున్న రైతులు

అర్వపల్లి : ఆయిల్‌పామ్ తోటల సాగు వైపు నియోజకవర్గంలోని రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా కోతుల సమస్య ఈ సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో ఆయిల్‌పామ్‌పై దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ వారే మొక్కలు సరఫరా చేయడంతో పాటు, పంటను కొనుగోలు చేస్తుండటంతో రైతులకు పంట అమ్ముకోవడం సులువుగా మారింది. దీనికి తోడు ప్రభుత్వం ఈ తోట సాగు చేస్తున్న రైతులకు పలు రకాల ప్రోత్సాహకాలు అందిస్తుంది. ముఖ్యంగా ఆయిల్‌పామ్ మొక్క రూ.193 ధర కాగా కేవలం రైతు రూ.20మాత్రమే చెల్లిస్తే మొక్కలు సరఫరా చేస్తుంది. దీంతో రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారిస్తున్నారు. అలాగే ఈ తోటకు ప్రభుత్వం డ్రిప్ సౌకర్యానికి 90శాతం సబ్సిడీగా ఇస్తున్నారు.


అడివెంలలో సాగవుతున్న ఆయిల్‌పామ్ తోట

నియోజకవర్గంలో 1980 ఎకరాల్లో సాగు..

తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో గతంలో కన్నా ఈ సారి ఆయిల్‌పామ్ తోటల సాగు పెరిగింది. దీంతో ఎక్కువ మంది రైతులు ఈ తోటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ సారి 257 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు సాగు చేశారు. కాగా నియోజకవర్గంలోని రైతుల ఆయిల్‌పామ్ పంటను కొనుగోలు చేయడానికి పతంజలి కంపెనీ వారు తుంగతుర్తిలో కేంద్రాన్ని ఏర్పాటు చేసి నెలకు నాలుగు రోజులు కొనుగోలు చేస్తుంది. దీంతో రైతులకు తగు మద్దతు ధరతో దక్కుతుండడంతో పాటు విక్రయించుకోవడానికి సులువుగా మారింది.

రైతులకు ప్రోత్సాహకాలు



ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తుంది. 90శాతం రాయితీపై డ్రిప్ సౌకర్యం అందిస్తున్నాం. అలాగే తుంగతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేస్తున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా 1980ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతుంది. అధిక లాభాలు వచ్చే ఈ తోటలను రైతులు సాగు చేయాలి.

– వి.ప్రమిత, ఉద్యానశాఖ అధికారి

ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పెంచాలి

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లాలోని పలు కళాశాలలను ఆయన సందర్శించిన అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లాలో భారీగా అడ్మిషన్లు పెరిగాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 464 అడ్మిషన్లు వచ్చాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నారని, ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు శ్రద్ధతీసుకొని ఉత్తీర్ణత పెంచేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రతిరోజు కళాశాలలకు విద్యార్థులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నీట్, ఎప్‌సెట్ క్లాసులను సద్వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన అడ్మిషన్లకు ఇంకా 15 రోజుల్లో వచ్చే అడ్మిషన్లకు సంబంధించిన టీసీలను ఆయా పాఠశాలల నుంచి తెప్పించుకోవాలన్నారు. ప్రతి కళాశాలలో మౌలిక వసతుల కోసం కళాశాల ప్రిన్సిపాల్స్ నుంచి వచ్చిన నివేదికల ద్వారా పరిశీలించి అన్ని కళాశాలల్లో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్‌సింగ్

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

తుంగతుర్తి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లను పెంచాలని ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్‌సింగ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. హాజరు శాతం పెంచడం కోసం ఇంటర్మీడియట్ బోర్డు ప్రతి శనివారం బోర్డు టైం టేబుల్ ప్రకారం పిల్లలతో ఆట పాటలు, హెల్ప్‌ప్రోగ్రాం నిర్వహించాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం భీమ్‌సింగ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజా మోహన్ రావు, అధ్యాపకులు, అధ్యాపక ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పరిశీలన

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని 323 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించి మాట్లాడారు. భూమి చుట్టూ హద్దురాళ్లను ఏర్పాటు చేస్తామని, ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది జహంగీర్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 148మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, నాయకులు గోపగాని వెంకటనారాయణ, పెరుమాళ్ల అన్నపూర్ణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వై.వెంకటేశ్వర్లు, జీడీ భిక్షం, నెమ్మాది భిక్షం, పుట్ట కిషోర్, జీవన్‌రెడ్డి, మొరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సుశీలమ్మ కుటుంబానికి పరామర్శ

సూర్యాపేట : మండలంలోని కేసారం గ్రామ మాజీ సర్పంచ్ దండ సుశీలమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

తుంగతుర్తి : సమాజంలో పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివని డిస్ట్రిక్ డీఎంటీ కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో తుంగతుర్తి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ నూతన కమిటీని ఎన్నుకుని ప్రమాణస్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా పోలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకన్న, కోశాధికారిగా గుండగాని రాములు, ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ఓరుగంటి శ్రీనివాస్, ఎలగందుల గిరి, యాదగిరిగౌడ్, కేతిరెడ్డి రవీందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. సభ్యులుగా తల్లాడ శ్రీను, గుడిపూడి లక్ష్మణరావు, ఎలగందుల సంజీవ, వీరబోయిన రాములుయాదవ్, గుడిపాటి సైదులు, డాక్టర్ యాకానందచారి, పులుసు వెంకటనారాయణగౌడ్, యాదగిరి, వేణు, తల్లాడ శ్రీను, ఓరుగంటి సుభాష్, కేతిరెడ్డి లతావిజయకుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ సతీష్‌కుమార్, కోడి సంతోష్, సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ కుమార్, కొండల్‌రెడ్డి, క్లబ్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.


లయన్స్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సభ్యులు

అనాథ ఆశ్రమంలో అన్నదానం


అన్నదానంలో పాల్గొన్న పెప్సీ కంపెనీ సిబ్బంది

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ గ్రామ శివారులో గల ఆలేటి ఆటం వరల్డ్ అనాథ ఆశ్రమంలో పెప్సీ కంపెనీ ఏఎస్‌ఎం వింజమూరు ప్రభాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం సిబ్బంది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాగర్ల విజయ్‌కుమార్, వీలియంసన్, బాలకృష్ణారెడ్డి, రవీందర్, రావిచెట్టు సత్యం, మధు, మౌలానా, అజయ్‌కుమార్, రాంప్రసాద్, సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జానపద వృత్తి కళాకారులను ఆదుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న కట్ట నరసింహ

సూర్యాపేట అర్బన్ : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జానపద వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50సంవత్సరాలు పైబడిన కళాకారులకు పెన్షన్ రూ.5వేలు ఇవ్వాలని, డీపీఆర్‌ఓ ద్వారా కళాకారులకు ప్రోగ్రామ్స్ ఇప్పించాలని, అన్ని రకాల కళాకారులకు గుర్తింపుకార్డులు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. అంతరించిపోతున్న జానపద కళారూపాలని రక్షించాలని, ప్రభుత్వం ఒక సమగ్రమైన సాంస్కృతిక విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రదర్శన సమయంలో కళాకారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూర రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకన్న, అవ్వారి గోవర్ధన్, పిడమర్తి అశోక్, మామిడి నాగసైదులు, నందిపాటి సతీష్, యాతాకుల ప్రవీణ్, కందుకూరి శ్రీకాంత్, జిల్లపల్లి నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న లచ్చిమళ్ల వెంకన్న

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కార్గిల్ వీరుడు లాన్స్‌నాయక్ గోపయ్యచారి ట్రస్ట్ మెమోరియల్ గ్రంథాలయం నిర్మాణానికి బుధవారం పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. వారిలో ఎంపీడీఓ పోలోజు సత్యనారాయణచారి–గాయత్రి రూ.25వేలు, టీయూటీఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు లచ్చిమళ్ల వెంకన్న–మంజుల రూ.30116లు నిర్మాణ కమిటీ సభ్యులు కొండమీది శ్రీనుకు అందజేశారు.

మహిళలు, బాలికలకు రక్షణగా సఖి కేంద్రాలు

తుంగతుర్తి : మహిళలకు, బాలికల రక్షణగా సఖి కేంద్రాలు పనిచేస్తున్నాయని సూర్యాపేట సఖి కేంద్రం వర్కర్ సుజాత, రజిత అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో పత్తి, వరి పొలాల్లో పనిచేస్తున్న కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గృహహింస, స్త్రీలపై ప్రస్తుతం జరుగుతున్న లైంగిక దాడులను సామాజిక మాధ్యమాల పాత్రల గురించి వివరించారు. మహిళలు స్వీయరక్షణ హక్కుల పట్ల చైతన్యం సమస్య ఎదురైనప్పుడు తగిన మార్గాలను ఎంచుకుని ధైర్యం మహిళల్లో పెంపొందించడమే సఖి కేంద్రాల ప్రధాన లక్ష్యమన్నారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్‌లైన్ నంబర్ 181ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.


సఖి కేంద్రంపై అవగాహన కల్పిస్తున్న సభ్యులు

వర్షాలు కురవాలని చుట్టుకాముడు


చుట్టు కాముడు ఆడుతున్న మహిళలు

తుంగతుర్తి : వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్నాయని, వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహిళలు చుట్టుకాముడు ఆడారు. ఈ సందర్భంగా ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ వరుణ దేవుడిని వేడుకున్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్మికులకు ఎమ్మెల్యే మందుల సామేలు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి పంపించిన దుస్తులను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఏఎంసీ డైరెక్టర్ బీరవోలు వాసుదేవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, కోటిరెడ్డి, జ్యోతుల వెంకన్న, సతీష్, కార్యదర్శి రమేష్, కార్మికులు ఉన్నారు.


కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

క్లుప్తంగా

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ


బాలకృష్ణ

పెన్‌పహాడ్ : మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాలకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన వెంకటేశ్వర్ రావు బదిలీపై నల్లగొండకు వెళ్లగా సూర్యాపేట ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కబడ్డీలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి


జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

సూర్యాపేట అర్బన్ : కబడ్డీ క్రీడలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి కబడ్డీ జిల్లా అసోసియేషన్ కృషి చేయాలని రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు కోరారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, నామా నరసింహారావులకు గుర్తింపు పత్రం అందజేసి మాట్లాడారు. జిల్లాలో కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆత్మకూరు మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల వెంకట్ రెడ్డిలు మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గునగంటి వెంకన్న నగిరే పర్వతాలు, బొల్లికొండ భిక్షం, గఫార్, సింహాద్రి తదితరుల పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత


బియ్యం అందజేస్తున్న ఎక్సైజ్ సీఐ

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎక్సైజ్ సీఐ బిక్కి గుర్వయ్య మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయంతో పాటు 50కేజీల బియ్యం అందజేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, బొజ్జ శ్రీనివాస్, పులుసు నాగేశ్వర్‌రావు, బిక్కి పరమేష్, కూసు రాంబాబు, బత్తుల తిరుమలేష్, తొట్ల హరీష్ తదితరులు ఉన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

తిరుమలగిరి : రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని తొండ రైతు వేదికలో నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకొని తొండ రైతు వేదిక, మామిడాల రైతు వేదికలో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి : మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మొలుగూరి రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని బుధవారం గ్రామ నాయకుడు కోల రమేష్‌గౌడ్ బాధితుడి కుటుంబానికి హైదరాబాద్‌లో అందజేశారు.

బీటీరోడ్డుగా మార్చాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి, వేల్పుచర్ల వెళ్లే గ్రామాలకు బీటీరోడ్లు నిర్మించడంతో పాటు అడివెంల నుంచి తిమ్మాపురం, కాసర్లపహాడ్ నుంచి వేల్పుచర్ల, కొత్తగూడెం నుంచి జాజిరెడ్డిగూడెం తదితర గ్రామాల లింక్‌రోడ్లను పక్కా రోడ్లుగా మార్చాలని పూలే–అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య అధికారులను కోరారు. బుధవారం ఈ విషయమై సంబంధిత జిల్లా, మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

వార్డుల అభివృద్ధికి సహకారం అవసరం

సూర్యాపేట : వార్డుల అభివృద్ధికి ప్రజల సహకారం అత్యవసరమని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. 100రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక 39వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు అభివృద్ధికి చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, డ్రెయినేజీ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై ప్రజలతో ఆయన చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, గౌసుద్దీన్, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు అధికారి మహేశ్వరి, కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడు గడ్డం వెంకన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్ రహీం, మాజీ కౌన్సిలర్ గాజుల రామ్బాయమ్మ, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.


సూర్యాపేట : అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్ల అందజేత

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) కిట్‌లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, రెయిన్ కోట్‌లను బుధవారం మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ప్రమాదకర వాతావరణంలో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది భద్రత ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి రోజువారీ పని సమయంలో పీపీఈ ఉపయోగంపై అవగాహన కల్పించారు. అదే విధంగా రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని అందించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల విలువ, ప్రయోజనాలను వివరించారు. అవసరమైన సమయాల్లో కార్మికులు, వారి కుటుంబాలు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, ఆర్‌ఐ గౌసుద్దీన్, శానిటరీ జవాన్లు, పబ్లిక్ టాయిలెట్ కేర్ టేకర్లు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లు, వేస్ట్ పిక్కర్స్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి


పెన్‌పహాడ్: సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్


చివ్వెంల : సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ వెంకటయ్య

పెన్‌పహాడ్ : విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్‌ఐ గోపికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సామాజిక అంశాలు, ధృఢ, మానసిక ధైర్యం వేధింపులను నిరోధించడం, ఆకతాయిలపై ఫిర్యాదు చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. డయల్ 100కు సమాచారం ఇచ్చి ఇలాంటి వేధింపులను నిరోధించడంలో ముందుకు రావాలని కోరారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్‌ఫోన్ బారిన పడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపికృష్ణ, ఎస్‌ఓ ఆసీయాజబీన్, ఏఎస్‌ఐ రాములు, హెడ్‌కానిస్టేబుళ్లు ఆంగోతు యాదగిరి, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు చదువుల్లో రాణించాలి

చివ్వెంల : బాలికలు చదువుల్లో రాణించాలని సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికలు క్రమశిక్షణతో చదువుకోవాలని, సమస్యలకు భయపడి భయాందోళనకు గురికావద్దన్నారు. మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండాలని, సమస్యలు వస్తే వారితో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.


అర్వపల్లి : అవగాహన కల్పిస్తున్న సీఐ

కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

అర్వపల్లి : బాలికలు కష్టపడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని నాగారం సీఐ నాగేశ్వరరావు కోరారు. పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్వపల్లిలోని కేజీబీవీలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఈట సైదులు, ఎస్‌ఓ నాగరాణి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు, పీడీ మల్లేష్, ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.


తుంగతుర్తి కోర్టులో సిబ్బందిని నియమించాలి


జిల్లా కోర్టులో ప్రిన్సిపల్ జడ్జికి వినతిపత్రం అందజేస్తున్న జ్ఞానసుందర్

తుంగతుర్తి : తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో సిబ్బంది పూర్తిస్థాయిలో లేక కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సూర్యాపేటలో ప్రిన్సిపల్ జడ్జికి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తుంగతుర్తి కోర్టులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఏడు ఉండగా ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, అలాగే మూడు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా వారిలో ఒకరిని నియమించారని, ఆ ఒక్కరు కూడా డిప్యూటేషన్‌పై జిల్లా కోర్టుకు పంపించారని తెలిపారు. కోర్టులో ఐదుగురు అటెండర్లు ఉండాల్సి ఉండగా నలుగురిని నియమించారు. వారిలో ఒకరిని సబ్ కోర్టుకు డిప్యూటేషన్‌పై పంపించారు. టైపిస్టులు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. ఒక స్టెనో ఉండగా వారిని డిప్యూటేషన్ పై జిల్లా కోర్టుకు పంపించారు. అలాగే కోర్టులో కాపిస్టు, ఎగ్జామినర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, డిప్యూటేషన్ రద్దుచేసి తిరిగి వారిని తుంగతుర్తి జూనియర్ కోర్టుకు పంపించాలని కోరినట్లు తెలిపారు.

కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ల జేఏసీ కమిటీ ఎన్నిక

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో గ్రామపంచాయతీ కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ల జేఏసీ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా లింగాల రాములు, ఉపాధ్యక్షుడిగా చింత మధు, ప్రధాన కార్యదర్శిగా గంట నాగర్జున ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా గోపగాని సత్యనారాయణ, కార్యదర్శులుగా బొడ్డు పీటర్, కోట రాంబాబు, జిల్లా జేఏసీ మహిళా కార్యదర్శిలుగా ఏలేటి సుమలత, పి.ఉష, కోశాధికారిగా కొండ సైదులు, సలహాదారులుగా తన్నీరు వెంకన్న, కేతవరం సైదులు, ప్రచార కార్యదర్శిగా లింగయ్య, మీడియా ఇన్‌చార్జ్‌గా వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా చెరుకు శంకర్, సయ్యద్ సిద్దిపాషా, భాషామియా, కలగాని ఉపేందర్, అంజయ్య, కృష్ణ, దావీదు, ముత్తయ్యను ఎన్నుకున్నారు.


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : విద్యార్థులు దాతలు అందించిన క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ తెలుగు ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ ఆర్థిక సహకారంతో రూ.10వేలు విలువ గల క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు క్రీడా దుస్తులు బహూకరించడం అభినందనీయమన్నారు. అనంతరం దాత కాటమల్ల సోమసుందర్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ చంద్రబాబు